# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 13, జూన్ 2023 8 పేజీలు


నా తెలంగాణ అస్థిత్వం కవితాగానంపై

## కవి, డా.కృష్ణంరాజుకు మంత్రి సన్మానం



2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సాహితీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో జరిగిన కవి సమ్మేళనంలో నా తెలంగాణ అస్థిత్వం, సాధించిన ప్రగతి అనే అంశంపై అద్భుత కవితాగానం చేసినందుకు కవి, నేత్రవైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజుకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంఢ్రత్ ఈశ్వర్‌లు శాలువతో ఘనంగా సన్మానించారు.



## దివ్యాంగులకు భరోసా....

# ఆసరా పింఛన్లు

2 లో..



- కృతజ్ఞత సభలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పింఛన్ పెంపుపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

దివ్యాంగుల అభ్యున్నతికి, సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన దివ్యాంగుల కృతజ్ఞత సభలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.4116 పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. పింఛన్ పెంపుపై నిర్మల్ జిల్లాలోని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.

## శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో ఏదైనా

వివరాలు 2 లో..

# సాధించవచ్చు

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

శారీరక ధృఢత్వం కలిగి ఉంటే ఆత్మవిశ్వసంతో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా సోమవారం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసిపి తిరుపతి రెడ్డి, జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు 2కే రన్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన తెలంగాణ కొరకు ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఓపేన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరి గిందని తెలి పారు.

## తెలంగాణ

2లో...

## పోలీసులపై నమ్మకం లేకే సిబిఐని

# ఆశ్రయించా...!



- అధికార బలంతో కేసును తప్పుతోవ పట్టిస్తున్నారు
- నిజం నిప్పులాంటిది పూర్తి దర్యాప్తు ద్వారా తెలుస్తుంది
- మమ్మల్ని వాడుకొని మోసం చేసింది నిజం కాదా
- ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

గత కొంతకాలంగా ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మధ్య వివాదం కొనసాగుతుంది.

## ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పకడ్బంధీగా

2 లో..

# నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలో రెండవసారి చేపట్టిన ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయం(కలెక్టరేట్)లోని కలెక్టర్ చాంబర్‌లో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



# దివ్యాంగులకు భరోసా ఆసరా పింఛన్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** దివ్యాంగుల అభ్యున్నతికి, సంక్షేమానికి అహర్నిషలు కృష చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల కృతజ్ఞత సభలో మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.4116 పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. పింఛన్ పెంపుపై నిర్మల్ జిల్లాలోని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు వృద్ధులకఉ కేవలం రూ.200 దివ్యాంగులకు రూ.500 పింఛన్లు మాత్రమే ఇచ్చేవారని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మనకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో రూ.200 పింఛన్ రూ.1000, దివ్యాంగులకు పింఛన్ రూ.500 నుంచి 1500లకు పెంచిందని, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1500 పెన్షన్‌ను రూ.3016కు పెంచిందని, అలాగే ఆసరా పింఛన్లతోపాటు పింఛన్‌దారుల వయో పరిమితి 57 ఏళ్లకు తగ్గించారిన వివరించారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా ఏ పనిచేయలేని దివ్యాం గులకు పింఛన్ సరిపోవడం లేదనే ఆలోచనతో మంచిర్యాల సభలో కేసీఆర్ అదనంగా వెయ్యి రూపాయలను పెంచు తున్నామని, వచ్చేనెల నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారని అన్నారు. దేశంలో దివ్యాంగులకు అత్య ధికంగా పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఆసరా పింఛన్లు ఈస్థాయిలో ఇస్తున్నారా అని ప్రశ్నించారు. పేదలకు కళ్యాణలక్ష్మి, రైతుబంధు, దళితబంధు, లాంటి పథకాలతో పేదలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘతన బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.



# ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023ను జిల్లాలో సక్రమంగా నిర్వహించాలని, 2023 అక్టోబర్ 1 నాటికి 18సం॥లు వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూన్ 23వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి పరిశీలన జరుగుతుందని, జూన్ 24 నుండి జూలై 24వ తేదీ వరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల జాబితాలో తప్పుడు వివరాల తొలగింపు, పోలింగ్ కేంద్రాల పరిధి నిర్ధారణ, జూలై 25 నుండి 31వ తేదీ వరకు ఫార్మాట్ 1నుండి 8వరకు ముసాయిదా జిబితా రూపకల్పన, ఆగష్టు 2వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ఆగష్టు 2నుండి 31వ తేదీ వరకు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని, ఇందు కొరకు రెండు శనివారాలు, రెండు ఆదివారాలు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, సెప్టంబర్ 22వ తేదీన ఫిర్యాదులు, అభ్యంత రాలను పరిశీలించి పరిష్కరించడం జరుగు తుందని, అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించి ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్స్ నియమించి, వారి వివరా లను జూలై 31వ తేదీలోగా సంబం ధిత తహసిల్దార్/ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి/ జిల్లా ఎన్నికల అధి కారికి బి.ఎల్.ఎ-2 (అనాక్స ర్-61) నమూనాలో అందించాలని తెలిపారు. సవరణ ప్రక్రియ సమ యంలో బూత్‌స్థాయి ఏజెంట్, మూతన స్థాయి అధికారులతో కలిసి ముసా యిదా ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు/ తప్పిదాలు ఉన్నా, అనర్హులు, మర ణించినా వారు, ఇతర ప్రాంతా లకు తరలివెళ్లినా, నకిలీగా నమోదు చేసుకున్న ఓటర్లను గుర్తించి జాబితా నుండి వివరాలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 21 నుండి ఈ.సి.ఎల్ ఇంజనీర్ల ద్వారా ప్రథమ స్థాయి పరిశీలన చేయ డం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధి కారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీసులపై నమ్మకం లేకే సిబిఐని ఆశ్రయించా..!

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** గత కొంతకాలంగా ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మధ్య వివాదం కొనసాగుతుంది. ఎమ్మెల్యే మమ్మల్ని ఆర్థికంగా, శారీరకంగా వాడుకొని మోసం చేశాడంటూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే, గతంలో ఇదే విషయంపై శేజల్ తన వద్ద ఉన్న ఆధారాలతో జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన మహిళా కమిషన్ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి, 15 రోజుల్లో దర్యాప్తు చేసి నివేదిక అందించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా తెలంగాణ పోలీసులపై నమ్మకం లేదని ఎమ్మెల్యే తన అధికారంతో డబ్బుతో కేసును తప్పుతోవ



పట్టిస్తున్నాడని, అందుకే న్యాయం కోసం నా వద్దనున్న ఆధారాలతో సిబిఐని ఆశ్రయించానని తెలిపింది. వారు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని, దుర్గం చిన్నయ్య పై కేసే నమోదై, అరెస్టు అయ్యేంతవరకు, నాకు న్యాయం జరిగే వరకు ఢిల్లీలోనే ఉండి పోరాటాన్ని కొనసాగిస్తానని శేజల్ మీడియాకు తెలిపాంది. బెల్లంపల్లి ఎమ్మెల్యే మోసం చేశాడంటూ ఆర్థికంగా మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులకు గురి చేశాడంటూ..ఆయన అనుచరులు ఇప్పటికి నన్ను వేధిస్తున్నారని ఒక ఆడ కూతురు ఆవేదనతో ఢిల్లీ నడిబోడ్డున ఒంటరిగా పోరాటం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తుంది?

# నా తెలంగాణ అస్థిత్వం కవితాగానంపై కవి, డా.కృష్ణంరాజుకు మంత్రి సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సాహితీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో జరిగిన కవి సమ్మేళనంలో నా తెలంగాణ అస్థిత్వం, సాధించిన ప్రగతి అనే అంశంపై అద్భుత కవితాగానం చేసినందుకు కవి, నేత్రవైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజుకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌లు శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రశంసాపత్రం, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మల్ కవులు, కళాకారులకు కాణాచి అని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులందరూ ఉద్యమ సాహిత్యాన్ని అందించి తెలంగాణ సాధనలో భాగస్వాములు అయ్యారని, అభివృద్ధిలో సైతం వారు తమ ఆలోచనలను ఆశయాలను పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** శారీరక ధృఢత్వం కలిగి ఉంటే ఆత్మవిశ్వసంతో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సావాల్లో భాగంగా సోమవారం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసిపి తిరుపతి రెడ్డి, జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డితో కలిసి జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు 2కే రన్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శారీరక ధృఢత్వం ఉంటే ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. యువత ప్రతి రోజు పరుగు, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన తెలంగాణ కొరకు ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఓపేన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత 9సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను ప్రజలందరికి తెలిసే విధంగా ప్రభుత్వం ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు వేడుకలు నిర్వహించ తలపెట్టిందని, ఈ ఉత్సవాలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల సంక్షేమమం కోసం వైద్య కళాశాలలు, సమీకృత కలెక్టరేట్లు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్, సమీకృత కూరగాయల మార్కెట్ తదితర ఎన్నో సంక్షేమాభివృదిద్ధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# బిసి కులాలన్నింటికి లక్ష మంజూరు వర్తింపజేయాలి

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం బిసి చేతివృత్తుల వారికి 100 శాతం మాఫీతో లక్ష రూపాయల మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం



రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్ అన్నారు.కానీ జాతీయ స్థాయిలో అగ్రవర్ణాల పేదలకి రిజర్వేషన్ కల్పించినట్లుగా,బిసిల్లో కులాల్లోని బీదలను గుర్తించి లబ్దిదారులందరికీ కూడా లక్ష రూపాయలు పథకం మంజూరు చేయడానికి ప్రకటన చేయాలని అన్నారు.చేతివృత్తుల పథకం ధరఖాస్తు గడువు తేదిని పొడగించి,14 కులాలకే కాకుండా మిగితా బిసి కులాలకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని అన్నారు.అలాగే బిసి బంధు పథకం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని పనులకు కుప్పకూలిపోయిన స్మశానవాటిక

**- కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటిలో నిర్మించిన స్మశానవాటికను నాణ్యతలేని నామమాత్రపు పనులు చేయడం వల్ల గాలివానకు కుప్పకూలిపోయిందని ప్రతిపక్ష నాయకులు అన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటి చైర్మెన్ అంకం రాజేందర్ కాంట్రాక్టర్గా ఉండి నిర్మించిన స్మశానవాటిక పనుల్లో నాణ్యత లేకనే కూలిపోయిందని అన్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలో ఫ్లోర్ లీడర్ రాజూరా సత్యం మాట్లాడుతూ మున్సిపాలిటి మొత్తం అవినీతికి నిలువెత్తున అడ్డాగా మారిపోయిందని అన్నారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడే 15 లక్షలతో ఆ స్మశానవాటికను నిర్మించారని, మళ్లీ అదే నిర్మాణంపైన నామమాత్రపు పనులు చేసి 62 లక్షల బిల్లులను అధికారులు లేపుకున్నారన్నారు. నిర్మాణం పూర్తి చేసుకుని సంవత్సరం కూడా గడవకముందే ఇలా చిన్నపాటి గాలికి కుప్పకూలిపోవడం ఎంటని ప్రశ్నించారు. ప్రజా డబ్బులను వృదాచేసి అవినీతికి పాల్పడిన మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, సంబంధిత కాంట్రాక్టర్లపైన కలెక్టర్ విచారణ జరిపాలని అన్నారు. దోషులను శిక్షించి డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంత విచ్చలవిడిగా అవినీతి జరుగుతున్నా నాణ్యతలేని నామమాత్రపు పనులు చేసి దొంగ బిల్లులు లేపుకుంటున్న కూడా స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే చూసి చూడనట్లుగా ఉండడం వెనుక ఎమ్మెల్యే హస్తం కూడా ఉందని అనుమానం వ్యక్తపరిచారు. అదేవిధంగా బీజేపీ నాయకులు నాయిని సంతోష్ మాట్లాడుతూ వైకుంఠదామం అవసరానికి గల బోరు, నల్లాలు, టాయిలెట్స్, కంప్లీట్ సెప్టిక్ ట్యాంక్ కూడా నిర్మించకుండా బిల్లులు ఏ విధంగా ఇస్తారని, దీనికి సంబంధించిన అధికారులపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి దోషులను శిక్షించాలని అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో దీనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. వెంటనే దీనిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని, తిరిగి ప్రజా డబ్బులను రికవరీ చేసి మళ్లీ దాన్ని పునర్నించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గం దీనిపైన స్పందించకపోతే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని, అఖిలపక్షం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సన్మానించిన భుక్యా జాన్సన్ నాయక్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఖానాపూర్ జ్యుడీషియల్ ఫస్ట్క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులను ఖానాపూర్ కోర్టు ప్రాంగణంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బార్ అసోసియేషన్ కార్యవర్గానికి హామీనిచ్చారు. తొలిసారి కోర్టు ప్రాంగణానికి వచ్చిన జాన్సన్ నాయక్ను కూడా బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు మంత్రరాజం సురేష్; కార్యవర్గ సభ్యులు మట్టేరి రాజశేఖర్, మొహమ్మద్ ఆసిఫ్ అలీ, బాశెట్టి శివ, కోల గంగయ్య, వెంకట్ మహేంద్ర, వెంకటేష్, కె.వినయ్, గోనె శ్రీనివాస్, న్యాయవాదులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కొత్తగూడెంలో ప్రజాగర్జన సభకు తరలివెళ్లిన సిపిఐ నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రజాగర్జన లక్ష గొంతుకల రణనినాదం భారీ బహిరంగ సభకు ప్రత్యేక రైలులో తరలి వెళ్లిన బెల్లంపల్లి నియోజకవర్గ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, మామిడాల రాజేశం, పట్టణ కార్యదర్శి డిఆర్ శ్రీధర్, తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, వేమనపల్లి మండల కార్యదర్ది అందె పురుషోత్తం, జిల్లా సమితి సభ్యులు ఆడేపు రాజమొగిలి, గుండా చంద్రమాణిక్యం, బియ్యాల ఉపేందర్, ఎల్తురి శంకర్, మేకల రాజేశం, బెల్లంపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, ఫిట్ కార్యదర్శి తిరుపతి గౌడ్, మిణుగురు లక్ష్మీనారాయణ, జాడీ పోశం, కొంకల రాజేష్, రామచందర్, స్వామిదాస్, బండారి శంకర్, భరత్, రత్నం, ఐలయ్య, కుందేల సంజీవ్, నరేష్, ఉప్పుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియెటన సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఉదయం ప్రథమ, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. సోమవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా జనరల్ 555, ఒకేషనల్ 37 మొత్తం 592 మంది విద్యార్థులకు గాను జనరల్ 524, ఒకేషనల్ 31 మంది హాజరయ్యారరని, 37 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ 103, ఒకేషనల్ 20 మొత్తం 123 మంది విద్యార్థులకు గాను జనరల్ 99, ఒకేషనల్ 18 మంది హాజరయ్యారని, 6 మంది గైర్హాజరయ్యారు. విద్యార్థులను ఉదయం 8 గంటల నుండే పరీక్ష కేంద్రాల్లో అనుమతించడం వల్ల 9 గంటలకు ఖచ్చితంగా పరీక్ష ప్రారంభమైందన్నారు. పరీక్షల నిమిత్తం 8 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. పరీక్షా కేంద్రాలను డీఈసీ బృందం, 1 ఫ్లయింగ్ స్క్వాడ్ త్రిసభ్య టీం, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించినట్లు తెలిపారు. హాల్ టికెట్ తదితర సమస్యలుంటే కంట్రోల్ రూ. నెం. 08733 - 293713కి కాల్ చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.





# నిర్మల్ వార్త

# గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్ర ప్రజల ఇలవేల్పు అయిన గజ్జమ్మల దేవి ఆలయంలో ఆదివారం గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి, అడెల్లి పోచమ్మ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. జక్కని గజేంధర్ గురుస్వామి, ఆలయ అర్చకులు నగేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అలంకరణ, పుష్పాభిషేకం, పల్లకిసేవ, ఘనంగా నిర్వహించారు. అమ్మవారి సేవకులు ఎల్లమ్మల శంకర్, జుట్టు సుధాకర్, తాటి శివకుమార్, చిప్ప సంజీవ్, తోట రాఘవేంధర్, కడార్ల హరిప్రసాద్, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రజల ఫిర్యాదులపై అధికారులు అలసత్వం వహించవద్దు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని, ప్రతీ సోమవారం ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి కలెక్టరేట్కు వచ్చి ఆర్జీల రూపంలో సమర్పిస్తారని, దీనిపై అధికారులు అలసత్వం వహించవద్దని జిల్లా అడిషినల్ కలెక్టర్ రాంబాబు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సోమవారం రోజు ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలతో ఆర్జీలను స్వీకరించారు. ఇందులో మొత్తం 35 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిపై అడిషినల్ కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# సిఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు జర్నలిస్టుల పాలాభిషేకం

నెల్లికుదురు(తొర్రూరు రూరల్), జూన్12, ప్రభాతవార్త



జర్నలిస్టుల సొంతింటికలను సాకారం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు రుణపడి ఉంటామని ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్గౌడ్, జలగం శేఖర్లు అన్నారు. ఇటీవల తొర్రూరు జర్నలిస్టులకు డబుల్బెడ్రూం ఇళ్లు కేటాయించడాన్ని హర్షిస్తూ సోమవారం సిఎం కేసీఆర్, మంత్రి దయాకర్రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల స్థితిగతులను గుర్తించి వారిబతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కొరుకున్న ఏకైక వ్యక్తి మంత్రి దయాకర్రావు అని కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించిన ఘనత మంత్రి దయాకర్రావుకే దక్కుతుందన్నారు. తొర్రూరు పాత్రికేయులకు డబుల్బెడ్రూం ఇళ్లు కేటాయిస్తానని మాట ఇచ్చి మంత్రి మాటకు కట్టుబడ్డారని అన్నారు. తొలిదశలో 40మందికి కేటాయించగా రెండవ విడతలో మరికొంతమందికి రానున్నాయని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవరకొండ కృష్ణప్రసాద్, వెంకటరమణ, రమేష్గౌడ్, యాదగిరి, సదాశివరావు, శ్రీనివాస్, రాము, నారాయణరాజు, కృష్ణ, యాకన్న, రాంబాబు, శ్రీకాంత్, కృష్ణ, శంకర్, ఏకాంతం, భాస్కర్, రవి, మహేష్, రామూర్తి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కటకం సుదర్శన్ మృతి దేశంలో విప్లవోద్యమానికి తీరని లోటు

**- సంస్మరణ సభలో విరసం రాష్ట్ర కార్యదర్శి పాణీ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సిపిఐ మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కటకం సుదర్శన్ మృతి దేశంలో విప్లవోద్యమానికి తీరని లోటని విప్లవం రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాణి అన్నారు. ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవనంలో కటకం సతీష్ అధ్యక్షతన జరిగిన కటకం సుదర్శన్ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దాదాపు 50 సంవత్సరాలు మావోయిస్టు పార్టీలో ఆదివాసీ గిరిజనుల, అణగారిన ప్రజల హక్కుల కోసం పనిచేసిన సుదర్శన్ విప్లవోద్యమ ఆచరణకు స్ఫూర్తి అన్నారు. రామకృష్ణా,హరిభూషణ్, నర్మద, గజ్జెల గంగారాం, పెద్ది శంకర్‌లు భౌతికంగా చనిపోయినా వారు నిర్మించిన మావోయిస్టు పార్టీ ఉద్యమం దేశవ్యాప్తమై కొనసాగుతుందన్నారు. అట్టడుగు స్థాయిలో బెల్లంపల్లి పట్టణంలో కన్నాల బస్తీలో ముగ్గురితో ప్రారంభమైన రాడికల్స్ ఉద్యమం కటకం సుదర్శన్, నల్ల ఆదిరెడ్డి, కట్ల మల్లేష్, లాంటి అనేక మంది అమరుల త్యాగఫలం భారత విప్లవోద్యమం నేడు ప్రపంచంలో ఆదర్శ ఉద్యమంగా సాగుతుందన్నారు. మావోయిస్టు పార్టీ మేధో బృందంలో ముఖ్యనేత కటకం సుదర్శన్ అని పాణి పేర్కొన్నారు. చివరి వరకు విప్లవం జయిస్తుందని, నేటి చిన్న విజయమే పెద్ద విజయానికి నాందివలుకుతుందని కటకం సుదర్శన్ నాడు పేర్కొన్నట్లు పాణి గుర్తు చేశారు. విప్లవోద్యమం నేడు ఆటుపోట్ల మధ్య కొనసాగు తోందన్నారు. ఈ సభలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ నాటి పరిస్థితుల్లో మావోయిస్టు ఎంతో అవసరం ఉండేదన్నారు. మావోయిస్టు పార్టీ ఉద్యమం కటకం సుదర్శన్ లాంటి అనేక మంది అమరుల తానయగాల ఫలితంగా పేద ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. ఈ సభలో పాల్గొన్న తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్యోగబరిత సందర్భాల్లో మాట్లాడడం గంభీరమైన అంశం ఇది అన్నారు.

**-ఆదివాసీ గూడెంలపై వైమానిక దాడులు తగవు...**

సభలో పాల్గొన్న తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు మాట్లాడుతూ నేడు మావోయిస్టు పార్టీ ఉద్యమం 16 రాష్ట్రాల్లో కొనసాగుతున్న తరుణంలో గిరిజన ఆదివాసీ గూడాలపై కేంద్ర ప్రభుత్వం డ్రోన్ దాడులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఛత్తీస్‌ఘడ్, బస్తర్ ప్రాంతాల్లో గగన తళం పై నుంచి కేంద్ర ప్రభుత్వం సీఆర్‌పిఎఫ్ పోలీసులచే బాంబు దాడులు చేయడం నిలిపి వేయాలన్నారు. అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ కుమారి మట్లాడుతూ మావోయిస్టు పార్టీ ఉద్యమంలో బెల్లంపల్లి పట్టణం నుంచి దాదాపు 50 మంది అమరులు అయ్యారని తెలిపారు. కటకం సుదర్శన్‌తో పాటు అమర వీరుల ఆశయాల సాధనకు సంఘం అని చేస్తుందన్నారు. దేశంలో ఇప్పటికి పదివేల మంది అమరులయ్యారని తెలిపారు. మాజీ మావోయిస్టు నాయకుడు మహ్మద్ హుస్సైన్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం కీలకమైందన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన గుండాయిజానికి, అత్యాచారాలకు వనయతిరేకంగా సుదర్శన్ పోరాడి వారిని అంతమొందిచారని తెలిపారు. ఈ సభలో తెలంగాణ ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు ఆడెపు సమ్మయ్య, గాయకుడు రాజు బృందం ఆలపించిన విప్లవ గేయాలు సభను ఉద్రూతలూగించాయి. అంతకు ముందు సుదర్శన్ కుటుంబీకులు కటకం రఘు. సతీష్, అమర వీరుల బందుమిత్రుల కమిటీ నాయకులు పద్మ, శాంతక్కలు, కటకం సుదర్శన్, చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, సీనియర్ జర్నలిస్టు ఎండి మునీర్, కార్మిక నాయకులు ఎండి రియాజ్ అహ్మద్, సబ్బని కృష్ణ, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్, సీనియర్ నేత కొయ్యల ఏమాజీ, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి మాజీ మావోయిస్టులు సానుభూతిపరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## 2కే రన్ పాల్గొన్న సభ్యులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మరసం పంపిణి

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం మంచిర్యాల పోలీస్ వారి ఆధ్వర్యంలో ఐబి చౌరస్తా నుంచి బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో పోలీస్ వారి సూచన మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి చల్లని నిమ్మరసం(షర్బత్) అందించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసిపి లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని సమయ సహకారాలు అందించిన లయన్ సభ్యులకు, ఆప్తమిత్రులకు అందరికి అధ్యక్షులు లయన్ ముఖేష్ ధన్యవాదములు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్‌గా దొంతుల ముఖేష్

మంచిర్యాల, ప్రభాతవార్త



గత ఈరు సంవత్సరాలుగా లయన్ సభ్యునిగా సమాజానికి అందిస్తున్న సేవలగాను జిల్లా గవర్నర్ లయన్ హనుమన్త రాజిరెడ్డి తన క్యాబినెట్లో 2023-24 సంవత్సరానికిగాను డిస్టిక్ కమిటీ టీం హంగర్ రిలీఫ్(అన్నదనం కార్యక్రమాలకు)గా లయన్ దొంతుల ముఖేష్‌ని నియమంచారు. ఈ సందర్భంగా జిల్లా క్యాబినేట్ మెంబర్‌గా లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా నిర్దేశించిన విధానాలకు లోబడి సమాజ సేవలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తు సమాజంలో లయన్ సంస్థ కీర్తి పెంపొందిస్తానని లయన్ దొంతుల ముఖేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ టీంకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు

## బంగారు పతకాలు సాధించిన మంచిర్యాల తైక్వాండో విద్యార్థులు

మంచిర్యాల, ప్రభాతవార్త



డెహ్రాడూన్‌లో జరుగుతున్న తైక్వాండో సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ సీనియర్ విద్యార్థులు సత్తా చాటారు. ఎం.సుజిత్, ఆర్.రోహిత్‌లు బంగారు పతకం సాధించగా, అజయ్ కాంస్యం పతకం సాధించారు. వీరికి జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చి రామారావు,మాస్టర్ జిల్లా పెళ్లి వెంకటస్వామి, శిక్షకులు మండ శ్రీనివాస్, అభినందించారు.

## అన్న పిల్లలను కాపాడబోయి విద్యుత్‌ఘాతంతో ప్రాణాలు పాగోట్టుకున్న యువకుడు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

విద్యుత్ సర్వీస్ వైరు తెగి పడటంతో ఆటో రిక్షాలో ఉన్న అన్న కొడుకులు ఇద్దరు చిన్న పిల్లల ప్రాణాలు పోతాయి అని భావించిన పెండ్యాల శరత్‌న కుమార్(22)అనే యువకుడు విద్యుత్ వైరును తొలగించి విద్యుత్‌ఘాతం నుంచి వారిని కాపాడి తను విద్యుత్‌ఘాతానికి గురై ప్రాణాలు పోగొట్టుకున్న హృదయ విదారక ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం రోజున చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణంలోని బూడిద గడ్డ బస్తీలో సోమవారం ఉదయం 9గంటల ప్రాంతంలో బస్తీలోని ఓ వీదిలోకి ఇసుక లోడ్‌తో వచ్చిన ట్రాక్టర్ డ్రైవర్ కారణంగా విద్యుత్ సర్వీస్ వైర్‌కు ట్రాక్టర్ తాకింది, దీంతో ఆ వైరు తెగి అక్కడ ఉన్న ఆటో రిక్షాపై పడిందని స్థానికులు తెలిపారు. అప్పటికే ఆ ఆటో రిక్షాలో శరత్ కుమార్ అన్న పెండ్యాల రాజ్ కుమార్ వారి పిల్లలను కాపాడబోయి విద్యుత్ ఘాతానికి గురికావడంతో స్థానికులు ఓ కర్రతో వైరును కొట్టారు అయిన కూడా ప్రమాదం నుంచి తప్పించుకున్నాడని పేర్కొన్నారు.



అక్కడికి వచ్చిన పెండ్యాల శరతన కుమార్ తన అన్న పిల్లలను కాపాడేందుకు వైరును లాగేసి విద్యుత్‌ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు, ఈ సంఘటన చూసే వారిని వినే వారి హృదయాలను కలిచి వేసింది. కాగా శరత్ కుమార్ స్థానికంగా ఓ షాపులో పని చేస్తున్నాడు. కగా శరత్ తండ్రి ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కొడుకులు వారిలో పెద్దవాడు శరత్ కుమార్ ఇంటికి చేదోడు వాదోడుగా ఉన్న శరత్ కుమార్ విద్యుత్‌ఘ్ఘాతానికి గురై అకాల మరణం చెందడంతో కుటుంబికుల రోదనలు మిన్నంటాయి. శరత్ కుమార్ విషాద ఘటనతో బూడిద గడ్డ బస్తీలో విషాదం అలుముకుంది, కాగా శరత్ కుమార్ మృతదేహాన్ని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌లు రేణికుంట్ల ఆసుపత్రికి వెళ్లి బాధితుని కుటుంబికులను పరామ ర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకు టామని వారు చెప్పారు.

## టూకే రన్‌లో బెల్లంపల్లి సిఓఈ గురుకుల విద్యార్థి భగవత్‌కు ప్రథమ బహుమతి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బెల్లంపల్లి డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2కే రన్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి 7వ తరగతి విద్యార్థి ఐనాల భగవత్ ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సింగరేణి మైదానంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, డిసిపి చేతుల మీదుగా మెమొంటో నగదు పుస్కారాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో స్ఫూర్తిని నింపే కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐనాల సైదులు, పిఈటి వామనన, సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తదితరులు పాల్గొన్నారు

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

**-జెండా ఊపి ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్, డిఎస్పి**

**-2కే రన్‌లో పాల్గొన్న వారికి పోలీసుల ఆధ్వర్యంలో టీషర్టు అందజేత**

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*






కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రీడా మైదానంలో సోమవారం ఉదయం 6 గంటలకు కాగజ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2కే రన్ నిర్వహించారు.ఎస్పీయం గ్రౌండ్ నుండి 2కే రన్‌ను జెండా ఊరి జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, డిఎస్పి కరుణాకర్ ప్రారంభించారు. 2కే రన్‌లో దాదావు 300 మంది పాల్గొనగా వారందరికి పోలీసుల ఆధ్వర్యంలో టీషర్టులు అందజేశారు. న్యూట్రి ప్లస్ డాక్టర్ సుమిత్ గుప్తా బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరోబిక్, జుంబా ఎక్సర్సైజ్ అందరిని అలరించి ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. 2కే రన్‌లో విజేతగా జి. వినయ్, రన్నర్‌గా తేజ నిలిచారు. పోలీసు విభాగం నుండి మొదటి బహుమతి పిసి నయీం, రెండో బహుమతి వినయ్‌లు గులుపొందారు. మహిళా విభాగం నుండి మొదటి బహుమతి కౌసర్ బాను, రెండో బహుమతి చిన్నారి టియాకు లభిచందింది. విజేతలకు జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్ చేతుల మీదుగా శీల్డుతో పాటు నగదు బహుమతులు అందజేశారు. 2కే రన్‌లో పాల్గొన్న వారికి పోలీసు ఆధ్వర్యంలో ఎనర్జీ డ్రిక్స్‌తో పాటు మార్వాయి జాగృతి సమాజ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు , బిస్కెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ సీఐ బుద్దె స్వామి, కౌటా సీఐ సాదిక్ పాషా, ఎస్ఐలు చంద్రశేఖర్, విక్రమ్, సోనియా, దీ కొండ రమేష్, వెంకటేష్, విజయ్, జగదీష్, సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ యువతీ యువకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రజా వేదిక

**- ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్**

*చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :*




చింతలమానేపల్లి మండల కేంద్రంలో 2021 డిసెంబర్ నుండి 2023 మార్చి వరకు జరిగిన ఎనిమిదన్నర కోట్ల రూపాయల నిధులతో చేసిన పనులపై కూలీలపై ప్రజా వేదిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, డీఆర్‌డిఓ సురేందరన ప్రజా వేదికలో పాల్గొన్నారు. మొత్తం 19 గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ ఏపీఓ మొదలు, టెక్నికల్ అసిస్టెంట్,ఉపాధి హామీ మండల అధికారులు, సిబ్బంది ఇలా అందరూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అవకతవకలలు జరిగాయని చట్టానికి విరుద్ధంగా ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేయడం ఇటు ప్రజా ధనం దుర్వినియోగం జరిగిన విషయం బయటపడింది. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో ఆశా వర్కర్‌కు , గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్‌లకు ఉపాధి కూలీలుగా చేర్చి పనులు కల్పించి కూలీ చెల్లించడం బయటపడింది. గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీఓ రాజన్న గత సోషల్ అడిట్‌లో అబ్జెక్షన్‌లు, రికవరి క్లీయర్ చేసుకోక పోవడం పనులు చూడకుండా రికార్డులు చేసినట్లు అడిట్ టీమ్ బయటపెట్టింది. రవీంద్రనగర్ 1 గ్రామ పంచాయతీలో 23 కల్లాలు మంజూరు కాగా వీఇలో 21 కల్లాలు నాసిరకంగా ఎలాంటి మెటిరియల్ వాడకుండా కంకర లేకుండానే కట్టినట్లు, అవి ఏడాది కిందటనే పగిలి ఇప్పుడు మొక్కలు, గడ్డి మొలుస్తున్న విషయం ఆధారాలతో సహా అడిట్ సిబ్బంది చూపెట్టారు. బాలాజీ అనుకోడ గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్ దగ్గర పెట్టిన వాటర్ ట్యాంక్ సింటెకన గాలికి ఎగిరి, పడిపోయిందని అక్కడి సెక్రటరీ అనూష చెప్పడంతో అలా ఎలా జరుగుతుంది ఎవన్నీ ఇంపాజిబుల్ అంటూ స్వయాన అడిషనల్ కలెక్టర్ విస్మయం వ్యక్తం చేశారు. ఇక హరితహారం కింద కాగితాల్లో లెక్కలు 90 శాతం సర్వైవల్ చూపగా ఇక్కడ మాత్రం చాలా పంచాయతీలో 50 శాతం కూడా లేనట్లు చెప్పడంపై అడిషనల్ కలెక్టర్ మండిపడ్డారు. అడిగితే 90,95 అంటారు ఇదేంటని ప్రశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేసే పని నిర్లఝ్యం చేస్తే చాలా ఇబ్బంది ఉంటుందని, ఇదంతా చట్టం ప్రకారం జరుగుతున్న విషయం గుర్తుచుకోవాలని హెచ్చరించారు. పనులపై నిర్లక్ష్యం వహించిన అవకతవకలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెనాల్టీ వసూలు చేస్తామని స్పస్టం చేశారు. జిల్లా కలెక్టరన ఆధ్వర్యంలో ప్రజా వేదిక రిపోర్ట్ ఫైనలైజ్ చేసి పెనాల్టీ వేస్తామని చెప్పారు. ఆడిపెల్లి సర్పంచ్ సంతోష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో రికవరి చేసిన డబ్బులు కూలీలకు అందలేదని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇక నుండి పెనాల్టీ రికవరిలు నేరుగా కూలీలు, లబ్దిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా వేదికలో జిల్లా విజిలెన్స్ అధికారి కృష్ణమూర్తి, జిల్లా అంబడ్స్ మన్ సాయిశ్రీ, ఎస్ఆర్‌పిలు సాయిలు, కొమురయ్య, ఎంపిపి పానయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా ఉంటా

**-బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్**

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బీజేపి పార్టీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ సోమవారం రూ. 50 వేల విలువ గల బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కోసం కుమ్రం భీం జిల్లా సరసర్వతి శిశుమందిర్‌ల అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత అద్భుతంగా పనిచేస్తున్నారని, విద్యార్థులకు ఉన్నత విద్య అందించడానికి ఎంతో సహకరిస్తున్నారని, పాఠశాలలో డిజిటల్ క్లాసులు, విద్యార్థులకు పోటీ పరీక్షలు, శిక్షణ, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించే దిశగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హితహిషులు ఇందూరి వెంకటేష్, వాడపల్లి గరుడ చలం, జిల్లా సభ్యురాలు భారతీ, అనిల్, పోషకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్‌శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండల విద్యుత్ శాఖ ఏఈ జగన్మోహన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్ విద్యుత్‌శాఖ సూరింటెండెంట్ ఇంజనీర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఈ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, విద్యుత్ సమస్యలపై ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఈ జగన్మోహన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి విషయాన్ని డీఈ, ఏడీలకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి మహమూబ్ ఒక ప్రకటనలో తెలిపారు. టీఎంఆర్ఐఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు టిజిటి/పిజిటి/జెఎల్/పిఇటి వంటి పలు పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల నైపుణ్యము, డెమో, అనుభవం ఆధారంగా మెరిట్‌లిస్టు తయారు చేసి భవిష్యత్‌లో ఏర్పడే ఖాళీలో ఔట్సోర్సింగ్ విధానం ద్వారా అభ్యర్థులకు అవకావం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో సమీపంలో మైనార్టీ పాఠశాల, కళాశాలలో ఈనెల 19 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. మరిత సమాచారం కోసం 9885498810, 9441048858 నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని సీపీఐ ఎంఎల్ రెడ్ పార్టీ జిల్లా కార్యదర్శి గొగర్ల తిరుపతి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాల కార్మికుల చట్టాలపై స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్ని చట్టాలు వచ్చినా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను అమలు పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పరిశ్రమలలో పనిచేసే బాల కార్మికులను వాటి నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ భారత్ మహాసభ జిల్లా అధ్యక్షులు పెందూర్ రాజేష్, దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు దయాకర్ పాటిల్ నగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ డంపింగ్ యార్డును వేరే చోటుకు తరలించాలి

**- కాంగ్రెస్ నాయకులు పెందూర్ ప్రభాకర్**

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ గ్రౌండ్ పక్కన డంపింగ్ యార్డును అక్కడి నుంచి తొలగించి వేరే చోటుకు మార్చాలని కాంగ్రెస్ నాయకులు పెందూర్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు కొమ్ము విజయ్, సునీల్ జాదవ్ స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డంపింగ్ యార్డును పరిశీలించి, దీని ద్వారా అక్కడి ప్రజలకు కలిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి అక్కడిని నుంచి డంపింగ్ యార్డును తొలగించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



సీనియర్ నాయకులు సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## బీసీల్లో అన్ని వర్గాల వారికి రుణాలు అందించాలని వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులతో పాటు అన్ని వర్గాల వారికి రుణాలు అందించాలని సోమవారం తలమడుగు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ వనజారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు మేకల రవికాంత్‌యాదవ్ మాట్లాడారు. బీసీల్లో గల అన్ని వర్గాలకు ప్రభుత్వం రుణాలను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, అధికార ప్రతినిధి గాజుల సాంబశివ్, తలమడుగు గ్రామ కమిటీ అధ్యక్షులు అసం రవీందర్, శశికాంత్ యాదవ్, వినోద్, శ్రీనివాస్, బ్రాహ్మం, వివిధ గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని దస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోయల్ పాండ్రీ గ్రామంలో ఆదివారం గాలివాన భీభత్సవం సృష్టించడంతో పుర్క భీంరావు ఇల్లు పైకప్పు లేచిపోయి తమ నిత్యవసర సరుకులు వర్షానికి తడిచి ముద్దాయయని ఆవేదన చెందడంతో కాంగ్రెస్ నాయకులు స్పందించి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు పెందూర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఇంద్రవెల్లి తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించి, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమోరే నాగోరావు, సిరాజుద్దీన్, కోసుబాయి, ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పుర్క చిత్రు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- జడ్పీ ఛైర్మన్ రాథోడ్ జనార్ధన్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. సోమవారం మండలంలోని మర్కగూడ గ్రామస్తులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఎండీ జునెద్, కుమ్ర భీంరావు, కొడప బాపురావు, కుమ్ర దేవురావు, కొడప లేతు, ఆత్రం భీంరావు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన మర్కగూడ గ్రామస్తులు

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని మర్కగూడ గ్రామస్తులు జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌ను ఉట్నూర్‌లోని తమ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో కమిటీ హాల్ మంజూరు చేయాలని విన్నవించారు. ఈవిషయమై జడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే తీసుకొచ్చి కమిటీ హాల్ సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ జునేద్, కుమ్ర బీంరావ్ పటేల్, కోడపా బాపురావు, కుమ్ర భీంరావ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు ఇస్తాం

బోథ్, ప్రభాతవార్త:



ఊరిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటికి సహాయం కింద రూ.5లక్షలు కాంగ్రెస్ పార్టీ అందజేస్తుందని బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ నేత ఆడే గజేందర్ అన్నారు. సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోట(కె) గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గజేందర్ గ్రామంలోని పేదల ఇండ్లను సందర్శించి భరోసానిచ్చారు. వారితో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ క్రికెట్ కిట్ల అందజేత


బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన స్థానిక ఎంపీపీ తుల శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ క్రికెట్ కిట్టలు సొసైటీ సభ్యులు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు పాల్గొన్నారు

## గురుకులన్ని సందర్శించిన డిప్యూటీ సెక్రటరీ

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల బాలికలు బోథ్‌ను హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుంచి డిప్యూటీ సెక్రటీర ప్రమీల నాయక్ స్కూల్ పున: ప్రారంభం కావడంతో సోమవారం సందర్శించారు. పిల్లలతో గడిపి వేసవి సెలవులోలన ఎలా వినియోగించుకున్నారు అడిగి తెలిసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ప్రిన్సిపాల్ సువర్ణలతను అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాదవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

యువత శారీర దృఢత్వంపై దృష్టి సారించాలని, ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి ఐటిఐ నుంచి జెండా చౌరస్తా, కమాన్ దగ్గర నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, ఎసిపితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని, పదవ సంవత్సరంలో ప్రవేశించిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఫలాలు అందుకునే దిశగా యువత దృఢంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని, శారీరక దృఢత్వం సాధింగలిగితే మానసికంగా ప్రశాంతత లభిస్తుందని, హెల్తీ బాడీ, హెల్తీ మైండ్ ఉంటుందని, దీని వల్లన నిర్దేశించుకున్న లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ 2కె రన్ కార్యక్రమం ద్వారా యువతకు ఫిట్నెస్‌పై దృష్టి సారించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దృఢత్వంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, దీని వల్ల మన జీవితంలో ఏర్పాటు చేసుకున్న లక్ష్య సాధనకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. భాగంగా తెలంగాణ రన్ 2కె నిర్వహిస్తున్నామని అన్నారు.

# యువత శారీక దృఢత్వం రన్నింగ్‌తో పెరుగుతుంది

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

**- పోలీసుల ఆధ్వర్యంలో 2.5కే రన్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త







రన్నింగ్ పోటీలతో యువతలో శారీరక దృఢత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి సురేష్ కుమార్ అధ్యక్షతన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ వద్ద నుండి ప్రారంభించిన 2.5కే రన్ పోటీలకు అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయితో కలిసి జెండా ఊపి ప్రారంబించారు. పోటీల అనంతరం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూయువత శారీకంగా మానసికంగా దృఢంగా ఉండాలని ఈ పోటీలు దానికి ఉపయోగడతాయని అన్నారు. పోలీసుల శారీరకంగా దృఢంగా ఉండడం ఎంతో ముఖ్యమని, జిల్లా పోలీసులు అందరూ ఫిట్‌గా ఉన్నారని దీనికి ఎస్పి కృషి కూడా ఎంతో ఉందని అన్నారు. ఇలాంటి పరుగుపందెంలో యువతను పాల్గొనేలా చేయడం గొప్ప విషయమని అన్నారు. యువత ఇదే స్ఫూర్తిని ప్రతి పోటీలో కొనసాగించాలని సూచించారు. జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ మాట్లాడుతూ పరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుందన్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా యువత రన్నింగ్ చేయాలన్నారు. తాను ప్రతీ రోజు తప్పకుండా 10 కిలోమీటర్లు పరిగెత్తుతాని తెలిపారు. అంతకు ముందు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమైన 2.5కే రన్ బస్టాండ్ చిల్డ్రన్స్ పార్క్ మీదుగా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ గాదెనేని మల్లేష్, డీఎస్‌పి శ్రీనివాస్, ఆసిఫాబాద్ సీఐ రాణా ప్రతాప్, డివిజన్ పరిధిలోని పోలీసులు, సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం వీవి ప్యాట్ల భద్రతకు పటిష్ట చర్యలు

**- కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త






ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఈవీఎం వివి ప్యాట్ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్స్‌ను అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీవోతో కలిసి వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వివి ప్యాట్ల భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈవీఎంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. రానున్న వారం రోజుల పాటు పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల పనితీరు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవీఎంల బ్యాటరీలను మార్చి వాటిని సిద్ధం చేయాని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈవీఎంలు సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం...

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారినిఽ దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రారంభమైన పాఠశాలలు

**- ఎండ వేడిమితో విద్యార్థుల ఇబ్బందులు**

చందుర్తి, ప్రభాతవార్త :



సోమవారం పా ఠ శాలలు ప్రారం భం కావడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాఠ శాలలకు హాజర య్యారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో విద్యా ర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభు త్వం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభించగా వాతావరణం చల్లబడక ఎండలు ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు ఉక్కపోతతో అవస్థలు పడ్డారు. ఎండలు అధికగా ఉండడంతో ఒక్కపూట బడులు కొనసాగిస్తే బాగుండేదని మండల ప్రజలు తెలిపారు.

## పార్టీ బలోపేతనికి కృషి చేయాలి

**-బిజేపి వనపర్తి జిల్లా ఇంచార్జి గోసిపల్లి ప్రతాప్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపి ని మరింత బలోపేతానికి కృషి చేయాలని బిజేపి వనపర్తి జిల్లా ఇంచార్జి గోసిపల్లి ప్రతాప్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పూర్వ కార్యకర్తల సమ్మేళనం సినియార్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్లలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, లగిశెట్టి శ్రీనివాస్, ఆడెపు రవీందర్, మల్లి కార్జున్, గోపి శ్రీలం రాజు, కౌన్సిలర్ గూడురి భాస్కర్, కమలాకర్, బర్కం లక్ష్మి, నాగుల శ్రీనివాస్, మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వార్డులను పరిశీలించిన జడ్పి చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా ఆసుపత్రి వార్డులలో పరిశుభ్రత పాటించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. సోమవారం జిల్లా ఆసుపత్రిలోని అన్ని వార్డులను జడ్పి చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14న వైద్యఆరోగ్య దినోత్సవం పద్మనాయక పంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను అదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని పురోగతిని తెలిపేలా కార్యక్రమం నిర్వహించాలని డాక్టర్లకు సూచించారు. ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి కేటీఆర్ హాజరవుతారని తెలపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌వో సుమాన్‌మోహన్ , సూపరిండెంట్ మురళిధర్, డాక్టర్లు ఉన్నారు.

## సిఎంఆర్ చెక్కులను పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు లబ్ధిదారులకు సిఎంఆర్ చెక్కులను వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అంద జేశారు. సోమవారం ప్రగతి నగర్ చెందిన అది రెడ్డికి 37500, చొక్కి తిరుపతికి 14వేలు కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సిఎంఆర్ లబ్ధిదారులకు మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో త్వరగా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సిఎంఆర్‌కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి శ్రీనివాస్, గజావాడ ప్రభాకర్, పిల్లా మహేందర్, బొల్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ 'కలం-స్నేహం' మిత్రుల సేవలు అభినందనీయం

**- కవులు, కళాకారులను అన్నిరంగాల్లో ప్రోత్సహించాలి**
**- కవి, ప్రముఖ నేత్రవైద్య నిపుణులు ఉప్పుకృష్ణంరాజు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ కలం-స్నేహం మిత్రుల సేవలు అభినందనీయమని, కవులు, కళాకారులను అన్నిరంగాల్లో ప్రోత్సహించాలని కవి, ప్రముఖ నేత్రవైద్య నిపుణులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు అన్నారు. సాహితీ మిత్రులు నిర్మల్ కలం స్నేహం ఆధ్వ ర్యంలో విశిష్ట సేవలు అందిస్తున్న సందర్భంగా యజ్ఞచార్యుడు, జ్యోతిష్య నిపుణులు, వాస్తు జ్ఞాని అయిన ప్రముఖ పురో హితుడు అర్చకుడు చక్రపాణి నరసింహామూర్తికి ఆసియా వేదిక్ సాంస్కృతిక విశ్వవిద్యాలయం నుంచి ఆగమనశాస్త్ర డాక్టరేట్ పట్టా పొందినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవి, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు హాజరై మాట్లాడారు. కలం స్నేహం కేవలం సాహిత్య కార్యక్రమాలే కాకుండా కవులు, కళాకారులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ వారిలో ప్రత్యేక శిక్షణ నైపుణ్యాలను పెంపొందించే విధంగా తోడ్పడుతుందని అన్నారు. సామాజిక సేవ కార్యక్రమంలో సైతం భాగస్వాముల వుతున్నందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేస్తున్నా మన్నారు. చక్రపాణి నరసింహామూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఆయన ఇంకా మరెన్నో శిఖరాలను అధిరో హించాలని పేర్కొ న్నారు. కలం స్నేహం స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యం ఇచ్చే మిత్ర సాహిత్య సమూ హమని సంస్థ అధ్యక్షురాలు నమలికుంట రజిత పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, నమలికొండ రజిత, కొండూరు పోతన్న, శిరీష, వాణిశ్రీ, దేవిప్రియ, శోభారాణి, కడారి దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూమిని కబ్జా చేసిన ఎమ్మెల్యే అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-లేదంటే కలెక్టర్‌ను ముట్టడిస్తాం**
**-బిజెపి జిల్లా సీనియర్ నేత కొయ్యాల ఏమాజి డిమాండ్**





బెల్లంపల్లి, ప్రభాతవార్త : బెల్లంపల్లి మండలం ఆకేనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 3లో దుర్గం పోశంకు చెందిన 2.75 ఎకరాల భూమిని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరులు కబ్జా చేశారని బిజేపి జిల్లా సీనియర్ నేత కొయ్యాల ఏమాజి తెలిపారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి ప్రెస్ కల్బ్‌లో బాధితులు దుర్గం లక్ష్మీ, ఆమె కొడుకులు దుర్గం రాజయ్య, దుర్గం లక్ష్మయ్య, దుర్గం శ్రీనివాస్, దుర్గం నాగార్జునలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏమాజి వివరాలు వెల్లడించారు. 1956 నుంచి ఇప్పటి వరకు దుర్గం పోశం కాస్తులో ఉన్నాడని ఆయన తెలిపారు. ఆయన చనిపోయిన తర్వాత లంబడితండా గ్రామానికి చెందిన బెల్లంపల్లి ఎమ్మెల్యే అనుచరులు బూక్య రాంచందర్, పరుషురాం, కిషన్, శంకర్, రవి, వీరంతా కలిసి దుర్గం లింగయ్య అనే వ్యక్తి పేరున అక్రమ పట్టా చేయించారని ఆయన ఆరోపించారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఈ భూమిని దొంగ పట్టా చేయించుకున్నా రవి బాధితులు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వద్దకు వెళ్లి చెప్పుకొని న్యాయం చేయాలని కోరితే బాధితులకు ఎమ్మెల్యే అన్యాయం చేశారని ఆయన స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల విలువ గల భూమిని దుర్గం లింగయ్యచే ఎమ్మెల్యే, బూక్య రాంచందర్‌లు ఈ భూమిని కబ్జా చేయించి దొంగ పట్టా చేయించారని ఆయన తెలిపారు. దుర్గం పోశం పేరున గల భూమిని దుర్గం లక్ష్మి పేరున మార్చి పట్టా చేయించారని జిల్లా కలెక్టర్‌ను బెల్లంపల్లి ఆర్డీవోను డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయాలను ముట్టడి స్తామని హెచ్చారించారు. ఐనా ఈ సమస్యను పట్టించుకోకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ఆమరణ నిరహార దీక్షలు చేపడతామని పేర్కొన్నారు.

# బస్‌పాస్‌లకు దరఖాస్తు చేసుకోండి

**- డిఎం ఎన్.సాయన్న**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




విద్యాసంస్థలు తెరుచుకున్న సందర్భంగా విద్యార్థులకు బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. 12 సంవత్సరాలలోపు బాలురకు 1నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న బాలికలకు ఉచిత బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్రీపాసులు 20 కిలోమీటర్ల వరకు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఫామ్‌పైన పెట్టి ఫామ్ పూరించి ప్రధానోపాధ్యాయుల సంతకం, స్టాంప్ వేసుకుని బోనఫైడ్ తీసుకుని నిర్మల్ బస్టాండ్‌లో గల కౌంటర్ వద్ద పాస్ పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ముందుగా బస్టాండ్‌లో గల కౌంటర్‌లో పాఠశాల/కళాశాల పేరు, ప్రధానోపాధ్యాయుల పేరు, మేల్ ఐడి, ఫోన్ నంబర్ తెలియపరచాలని, ప్రైవేటు పాఠశాల/కళాశాల యాజమాన్యాలు ఆర్టీసీకి అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ అకౌంట్ ఆఫీసర్ టిఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్ పేరుపైన డిడి యూనియన్ బ్యాంక్ నిర్మల్ బస్టాండ్ బస్‌పాస్ కౌంటర్‌లో జమచేయాలని ఆయన కోరారు. డిడి ఇచ్చిన పిమ్మట మీకు యూజర్ ఐడి, పాస్‌వర్డ్ క్రియేటివ్ అవుతుందని, విద్యార్థులు బస్‌పాస్ ఆన్‌లైన్ చేసుకున్నాక మీ యూజర్ ఐడికి మెసేజ్ వస్తుందని, విద్యార్థి వివరాలు విస్ప్లేపైన కనబడు తుందన్నారు. అది మీరు ఫార్వర్డ్ చేస్తేనే విద్యార్థి బస్‌పాస్ పొందుతాడని ఆయన తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలు కట్టవలిసిన అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు ఉంటాయని తెలిపారు.

# వాసవి వరల్డ్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ రోడ్డు పక్కనే ఉన్న వాసవి వరల్డ్ స్కూల్‌ను సోమవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్కూల్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి తిలకించారు. అధునాతన సౌకర్యాలతో ఈ పాఠశాలను నిర్మించిన వాసవి యాజమాన్యాన్ని మంత్రఇ అభి నందించారు. విద్యా ర్థులు మంచిగా చదువు కుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని చిన్నా రులకు సూచి ంచారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంఢ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథా లయ చైర్మెన్ ఎర్రవోతు రాజేంధర్, అల్లోల సురేంధర్‌రెడ్డి, అల్లోల మురళీ ధర్‌రెడ్డి, విద్యాశాఖఅధికారి, మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, శ్యామ్ నాయక్, ఎంపిపి మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృంధం తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో జోగురామన్న

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఎంపీపీ తుల శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఆదిలాబాద్ తన నివాసంలో కేక్ కట్ చేయించిన ఎమ్మెల్యే జోగురామన్న ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కేక్ తిని పించుకుంటూ సంతోషం ఆనందానిన పంచుకున్నారు. వీరితో స్థానిక నాయకులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి త్వరగా చర్యలు చేపట్టాలి

**-డీడీ డాక్టర్ దిలీప్‌కుమార్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని డీడీ డాక్టర్ దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్క రించాలంటూ అర్జీలను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఓఎస్‌డీ కృష్ణయ్య, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాం నాయక్ హాజరయ్యారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకి ఇండ్లు మంజూరు చేయాలి



కడెం, ప్రభాతవార్త : జర్నలిస్టులందరికి రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లని కేటాయించాలని నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ఇప్పటివరకు వారికి ఇండ్లు కేటాయించకపోవడం సరైందని కాదని, జర్నలిస్టులు నిత్యం ప్రజల బాగోగులకై సమస్యలని కలం మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ఏ సమస్యలు ఉన్నా అక్కడికి వెళ్లి వాటిని పరిష్కరించే దిశగా ప్రజల కష్టాలు విని కలం ద్వారా జర్నలిస్టులు సమాజంకి ఎంతో మేలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.